## "2-2-2 సూత్రము" స్త్రీలు బోధ చేసేందుకు ద్వారం తెరిచేదిగా వున్నదా?

| Key Term |
|---|
| ἄνθρωπος |
| *anthropos* = human |

**ఖచ్చితంగా వుంది!** పౌలు తిమోతికి వ్రాసిన చివరి పత్రికలో సువార్త బహు వేగంగా వ్యాప్తిచెందుటకైన నా హృదయవాంఛ కలిగివున్నాడు. అభివృద్ధి ఎంత త్వరగా విస్తరిస్తుందో అందుకు ఎట్టి మనుష్యులు అవసరమో అనే ఆదేశాలు పౌలు తిమోతికి స్పష్టముగా తెలియచేసాడు. ఈ సలహా 2తిమోతి 2:2 నుండి పుట్టుకొచ్చింది గనుక దీనిని మనము **2-2-2 సూత్రముగా** పరిగణించుకుంటున్నాము.

"నీవు అనేక సాక్ష్యులయెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్ధ్యముగల నమ్మకమైన మనుష్యులకు (ఆంత్రొపోస్) అప్పగింపుము"

అనేక బైబిలు తర్జుమాలలో 'నమ్మకమైన పురుషులకు అప్పగించుము' అని వున్నది. అయితే పౌలు ఇక్కడ వాడిన గ్రీకు పదము స్త్రీ పురుషులిద్దరికి వర్తిస్తుంది. మొదటిగా ఆలోచిస్తే, ఈ వచనము స్త్రీ పురుషులు ఏకమనస్సు (భుజం నుండి భుజం) కలిగి ప్రయాసపడమని చెప్పుటలేదు. అసలు పౌలు ఇక్కడ ఏమి చెప్పాడో అలోచిద్దాం. ఒకవేళ అతడు నిజముగా పురుషులను గూర్చే చెప్పగోరితే సామర్థ్యముగల నమ్మకమైన మనుస్యులు అనే దగ్గర 'ఆన' (పురుషులు) అనే పదము వాడుండే వాడు. కాని పౌలు 'అన' అనే పదానికి బదులు "ఆంత్రొపోస్" అనగా మనుష్యులు లేక ప్రజలు అనే పదాన్ని వుపయోగించాడు. స్త్రీలు పరచర్య చేయకూడదని పౌలు ఇక్కడ ఆశించినట్లయితే, అతడు ఒక పెద్ద అవకాశమును కోల్పోయియుండేవాడు. సామర్థ్యము నమ్మకస్థులైన మనుష్యులు అని చెప్పుట వలన, ప్రేక్షకులకు  మంచి విషయాలను ఇతరులకు అందించాలంటే అందుకు సామర్థ్యమును నమ్మకస్థులైన స్త్రీ పురుషులు అవసరమని అర్ధమౌతుంది. ఈ వచనము వాక్యమును ప్రకటించాల నుకునే భక్తిగల స్త్రీలకు మంచి ఊరటనిచ్చేదిగా వున్నది.❄ స్త్రీ పురుషులలో అనేకులు అబద్ధ బోధకులు ఎఫెసులో వుండగా, పౌలు దేవుని సువార్త ప్రకటించుటకు నమ్మకమైన పరిచారకుల కొరకు వెతుకుతున్నాడు. (స్త్రీ దైవాధికారముతో వాక్యమును ప్రకటించగలదా? (తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో అబద్ధ బోధకులను గూర్చి పౌలు ఏవిధంగా తెలియచేసాడో అర్ధముచేసికొనుటకు, ది ఒన్ పేజర్‌ను గమనించండి).